క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



జానకంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి

పుట్టపర్తి: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఆ పార్టీ సీనియర్ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయన బుధవారం బుక్కపట్నం మండలం జానకంపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, బట్టల కేశప్ప, సొసైటీ అధ్యక్షుడు గండ్లూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి, పుటికిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, నాగభూషణరెడ్డి, గొల్ల ఆంజనేయులు, చెన్నప్ప, శేషప్ప, పి.రామకృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, చలపతి, సూర్యనారాయణ, వైటీ రామకృష్ణారెడ్డి, జానకంపల్లి యూత్ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు



డాక్టర్ హుస్సేన్‌కు కరపత్రం అందిస్తున్న అగ్నిమాపక అధికారి

కదిరి టౌన్: కదిరి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో బుధవారం అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించారు. అగ్నిమాపక సిబ్బంది ఆస్పత్రి సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తర్వాత అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫైర్ అధికారి మన్సూర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ధర్మవరం అర్బన్: అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థి దశలోనే అవగాహన కల్గిఉండాలని అగ్నిమాపక అధికారి రాజు తెలిపారు. బుధవారం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి



రవీంద్రారెడ్డి(ఫైల్)

కదిరి అర్బన్: కే. బ్రాహ్మణపల్లి జెడ్పీ ఉన్నతపాఠశాలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న లింగాల రవీంద్రారెడ్డి(59) అనే ఉపాధ్యాయుడు అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పలువురు ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పించారు.

నేడు 'దుద్దుకుంట' ఎన్నికల ప్రచారం

ఓడీచెరువు: ఇనగలూరు, గాజుకుంటపల్లి, బోడిఎద్దులపల్లి, రామిరెడ్డిపల్లి, శెట్టివారిపల్లిలో గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

నేడు ఎన్నికల ప్రచారం

తనకల్లు: గేమేనాయక్‌తండా పంచాయతీలోని కమతంపల్లి నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ గురువారం ఉదయం ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు.ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

నేడు కనగానపల్లిలో ఎన్నికల ప్రచారం

కనగానపల్లి: మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న అఖిల్

కదిరి టౌన్: పట్టణంలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఎనిమిదో వార్డులు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ కుమారుడు బీఎస్ సయ్యద్ మహహ్మద్ అఖిల్ ఇంటింటా ప్రచారం చేపట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్నను మరోసారి గెలిపించుకుందామని ప్రజలను కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కొమ్ము గంగాదేవి, శంకర్, బాబ్జాన్, అల్తాఫ్, బాబా, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

జగమంతా రామమయం



కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



ముదిగుబ్బలో కల్యాణోత్సవాన్ని జరుపుతున్న వేద పండితులు



ధర్మవరం దుర్గానగర్‌లో ఉట్టి కొడుతున్న బాలిక



ధర్మవరం మండలం గొట్లూరులో పూజ చేయిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి



న్యామద్దెలలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



గాండ్లపెంటలో సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



పాలపాటిదిన్నె ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న డీఎస్పీ శ్రీలత

బత్తలపల్లి: మండలంలో శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. పోట్లమర్రిలో బుధవారం ఆంజనేయస్వామి ఆలయం ముందు ఉట్టికొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. యువకులు చెడిపోతుల మునీంద్ర, చెడిపోతుల రవి ఉట్లమాను పైకి ఎక్కడంతో గ్రామస్తులు అభినందించారు. పలు గ్రామాల్లో సీతారాముల విగ్రహాలను ఊరేగించారు. బత్తలపల్లి, జలాలపురం, గుమ్మల్లకుంటలో సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. ముషూరు బీసీ కాలనీలో రాతిదూలం లాగుడు పోటీలను ఏర్పాటు చేశారు. లింగారెడ్డిపల్లిలో మాజీ ఎంపీపీ గుర్రం వనజ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి గ్రామపెద్దలతో కలిసి సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. బత్తలపల్లిలో పంచరత్నాలు నాటప్రదర్శన నిర్వహించారు. ఏపీ కురుబ కార్పోరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కుందేళ్ల పార్వేటను నిర్వహించారు.

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని పాతూరు ఆంజనేయస్వామి గుడి ప్రాంగణంలో బుధవారం సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. అర్చకులు రంగాచారి, రమేష్ ఆచారి కల్యాణోత్సవాన్ని జరిపించారు. సీతమ్మ తరపున కొండేటి ప్రతాప్, రేఖ దంపతులు, శ్రీరాముల వారి తరపున జగదీష్ , ఉజ్వల దంపతులు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. సీతమ్మ పట్టు చీరను రూ.5,200లకు నేసే రామక్రిష్ణ స్వామి పట్టుపంచెను రూ.3,500లకు ముళ్లగూరి వెంకటరాముడు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

ధర్మవరం రూరల్: గొట్లూరులోని అతి పురాతన అభయ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకట క్రిష్టారెడ్డి స్వామిని దర్శించుకుని పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలో భక్తులకు అన్నదానం చేశారు.

ధర్మవరం రూరల్: చిగిచెర్ల గ్రామంలో బుధవారం శ్రీరామ నవమిని పురస్కరించుకొని శ్రీరాముడు, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని ఊరేగింపుగా ఊరి సమీపంలోని పొలాల్లోకి వెళ్లి అక్కడ శ్రీరాముని చిత్ర పటాన్ని వుంచి ప్రత్యేక పూజల అనంతరం పార్వేటా కార్యక్రమాన్ని నిర్వహించారు.

తాడిమర్రి: మండలవ్యాప్తంగా బుధవారం శ్రీరామ నవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సీతారామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణం జరిపించారు. భక్తులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

కొత్తచెరువు: మండల వ్యాప్తంగా బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. కొత్తచెరువు, భైరాపురంలో సీతారాముల కల్యాణం కనుల పండువగా సాగింది. పెద్దసంఖ్యలో భక్తులు స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

కదిరి టౌన్: శ్రీరామనవమి సందర్భంగా మారుతినగర్‌లోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం , సైదాపురం ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా సాగింది. ఆలయ ఆవరణలో ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి అర్చకులు మొదట హోమం నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు డాక్టర్ శంకరయ్య ఆధ్వర్యంలో సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం శాస్త్రోక్తంగా సీతారాముల కల్యాణోత్సవం జరిగింది. సైదాపురం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో అర్చకులు పాపయ్య శ్యాస్త్రి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. వేలాది భక్తులు తరలివచ్చారు.

కదిరి అర్బన్: పట్నంలోని సీతారాముల ఆలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. కార్యక్రమంలో పెద్దెత్తున భక్తులు పాల్గొన్నారు.

ఎన్పీకుంట: మండల కేంద్రంలోని పెద్దబజారు, పెడబల్లి, పాపన్నగారిపల్లి, పి కొత్తపల్లి, గొకనపల్లిల్లో రామాలయాల్లో శ్రామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాపన్నగారిపల్లి రామాలయంలో నిర్వహించిన సీతారాముల కళాణోత్సవంలో జెడ్పీటీసీ సభ్యురాలు ఆవులశ్రీదేవి, బీసీనేత ఆవుల బాలక్రిష్ణ నాయుడు, గొకనపేట రామాలయంలో నిర్వహించిన కళ్యాణోత్సవంలో సర్పంచ్ రామాంజులురెడ్డి దంపతులు పాల్గొన్నారు. మండలకేంద్రంతో పాటు పి కొత్తపల్లి, పాపన్నగారిపల్లి గ్రామాలలో గురువారం రాత్రి సీతారాముల ఉత్సవమూర్తులను పల్లకీలో కొలువు దీర్చి పురవీధుల్లో ఊరేగించారు.

తలుపుల: శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మండలంలోని రామాలయాల్లో సీతారాముల వారి కల్యాణోత్సం వైభవంగా జరిగింది. భక్తులకు అనంతరం అన్నదానం నిర్వహించారు. రాత్రికి సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

అమడగూరు: కందుకూరిపల్లి, చీకిరేవులపల్లి, బాలప్పగారిపల్లి, శీతిరెడ్డిపల్లి, మహమ్మదాబాద్, మలకవారిపల్లి గ్రామాల్లో గ్రామ పెద్దలు సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణాల్లో భక్తులకు అన్నదానం చేపట్టారు. అలాగే పలు గ్రామాల్లో సీతారాముల చిత్రపటాలను ఊరేగించారు.

చెన్నేకొత్తపల్లి: మండల వ్యాప్తంగా బుధవారం శ్రీరామ నవమి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సీతారామస్వామి దేవాలయంలో ఉదయాన్నే స్వామి మూల విరాట్‌కు అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో సీతారాములకు కల్యాణం జరిపించారు. స్వామి వారి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంలో సీతారామ లక్ష్మణ, హనుమంతుడి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి పట్టణంలోని ప్రధాన వీధుల్లో మేళతాళాలతో ఊరేగించారు.

ఘనంగా రథోత్సవం..

మండల పరిధిలోని న్యామద్దెలలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని మూల విరాట్‌కు అభిషేకాలు చేశారు. అనంతరం గ్రామంలో స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి రథాన్ని లాగారు. గ్రామంలో శ్రీరామనామం మార్మోగింది.

తనకల్లు: స్థానిక కన్యకాపరమేశ్వరీ, తవళం ఆలయాల్లో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. తవళంలో నిర్వహించిన కల్యాణోత్సవానికి వైఎస్సార్ సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్, నాయకులు భక్తవత్సలరెడ్డి, సంజీవురెడ్డి దేశాయి, గణేష్‌రెడ్డి, మైనార్టీ నాయకులు బీఎస్ తబ్రేజ్, చాంద్‌బాషా, తబ్రేజ్, కలామ్, గణేష్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, నరేంద్ర, శ్రీకంఠారెడ్డి, సమరసింహారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సీతారాముల ఆలయంలో మధ్యాహ్నం స్వామి కల్యాణోత్సాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం శ్రీసీతారాముల వారి ఉత్సవ విగ్రహన్ని పురవీధుల్లో ఊరేగించారు.

ధర్మవరం అర్బన్: పట్టణంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. లోనికోటలోని సీతారాముల ఆలయంలో సీతారాముల కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రామ్‌నగర్‌లోని కోదండరామస్వామి ఆలయం, మారుతీనగర్‌లోని సీతారాముల కల్యాణ మండపం, దుర్గానగర్ రామాలయం, వెన్నముద్దల వేణుగోపాలస్వామి ఆలయం, కొత్తపేట జానకి రామాలయం, వేణుగోపాల్‌స్వామి ఆలయం , రాజేంద్రనగర్‌లోని రామాలయం, గీతానగర్‌లోని రామాలయం, శివానగర్‌లోని శివాలయం, కొత్తపేటలోని ఆంజనేయస్వామి ఆలయం, లక్ష్మీచెన్నకేశవపురంలోని రామాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. పలు వార్డుల్లో అన్నదానంతో పాటు యువకులు ఉట్లు కొడుతూ రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు.

కేతిరెడ్డి మూడోసారీ గెలవాలని పూజలు

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలవాలని దుర్గానగర్ రామాలయంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కోటిరెడ్డి బాలిరెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర జాయింట్ కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు చింతా భాస్కర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు చేయించారు. ఇదిలా ఉండగా వీహెచ్‌పీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎరగుంట సీతారామంజనేయస్వామి ఆలయం నుంచి బైకు ర్యాలీ చేపట్టారు.

పుట్టపర్తి అర్బన్: గంగిరెడ్డిపల్లెలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు కోలాహలంగా జరిగాయి. గ్రామ సమీపంలోని కొండపై వెలసిన మహిమాన్వితుడు అభయాంజనేయస్వామి దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గ్రామ సమీపంలోని చెరువులో ఉట్ల పరుష నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు ఉట్ల మాను ఎక్కడానికి పోటీ పడ్డారు. పెడపల్లి, ప్రశాంతి గ్రామం, బత్తలపల్లి, అమగొండపాళ్యం, వెంగళమ్మచెరువు, చెర్లోపల్లి, రామాలయాలు, ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

నల్లచెరువు: పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం ఆలయ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం జరిగింది. భక్త కల్యాణాన్ని కన్నులారా తిలకించారు. కదిరి డీఎస్పీ శ్రీలత స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీఎస్పీతో పాటు నల్లచెరువు ఎస్ఐ లింగన్న ఉన్నారు.

కనగానపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం శ్రీరామ నవమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తగరకుంట, మామిళ్లపల్లి, కొత్తూరు గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాములకు కల్యాణం జరిపించారు. ఆలయాల వద్ద భక్తులకు పానకాలు పంపిణీ చేశారు. ఇక సాయంత్రం గ్రామాల్లో సీతారాముల విగ్రహాలను ఊరేగించారు.

పుట్టపర్తి రూరల్: ఎనుములపల్లిలో బుధవారం ఉట్ల పరుష ఘనంగా నిర్వహించారు.రామాలయం సమీపాన హనుమాన్, హరిహర అలయం, సత్యమ్మ, లక్ష్మీనరసింహ స్వామి ఆలయాల ప్రాంగణంలో 55 అడుగు ఉట్ల మాను యువకులు చేసిన ప్రయత్నం ప్రేక్షకులను అనందపరవశానికి గురి చేసింది.బీసీ కాలనీకి చెందిన గుడిశ కేశవ ఉట్టి కొట్టి నగదు బహుమతిని గెలుచుకున్నారు.



ఎన్పీకుంట మండలం ఎన్.రెడ్డివారిపల్లిలో సీతారాముల కల్యాణోత్సవం



తనకల్లు మండలం తవళంలో శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మక్బూల్ అహ్మద్

రమణీయం.. సీతారాముల కల్యాణం



సీతారాములకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి దంపతులు

నల్లమాడ: శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం నల్లసింగయ్యగారిపల్లి రామాలయంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఆయన సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం రమణీయంగా సాగింది. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి ఇంటి నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టువస్త్రాలను తలపై మోసుకెళ్లి సీతారాముల వారికి సమర్పించారు. వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. కల్యాణోత్సవానికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, ఆయన సతీమణి దుద్దుకుంట అపర్ణారెడ్డి ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యంగా పుట్టపర్తి నియోజకవర్గంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండేలా ఆశీర్వదించాలని సీతారాములను వేడుకున్నట్లు తెలిపారు. నల్లమాడ రామాలయంలో ఆలయ కమిటీ సభ్యులు పొరకల రమణ, గోపాలయ్య, వాసుదేవగుప్త, రమేష్, ఫర్టిలైజర్స్ రఘునాథరెడ్డి, ఎల్ఐసీ రమణ తదితరుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవం జరిపించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పల్లకీలో సీతారాముల విగ్రహాలను కొలువుదీర్చి గ్రామంలో ఊరేగించారు. యర్రవంకపల్లి, పెద్దకోట్లపల్లి, రెడ్డిపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో సీతారాముల కల్యాణం జరిగింది.

భోజనానికి పిలిచి టీడీపీ కండువా వేశారు

- కొన్ని గంటల్లోనే సొంతగూటికి గిరిజనులు



వైఎస్సార్‌సీపీ గూటికి తిరిగొచ్చిన గిరిజనులతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: ఎన్నికల వేళ ప్రజలను మభ్యపెట్టాలని టీడీపీ నాయకులు నానా తంటాలు పడుతున్నారు. మంగళవారం భోజనానికి వెళ్లిన తమకు బలవంతంగా టీడీపీ కండువాలు కప్పారని పెమనకుంటపల్లి తండావాసులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం జరిగిన కొన్ని గంటల్లోనే వారు స్వచ్ఛందంగా పుట్టపర్తిలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తిరిగి సొంత గూటికి (వైఎస్సార్ సీపీలో) చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రమేష్‌నాయక్, వేణుగోపాల్‌నాయక్, ప్రభునాయక్, చంద్రానాయక్, శాంతీబాయి, తులసీబాయి, సుశీలాబాయి,చౌలీబాయి, మీనా బాయి, శీతిబాయి, కమలమ్మ మాట్లాడుతూ మా తండాకు పక్క గ్రామం, బాగా తెలిసిన వ్యక్తి కావడంతో విందు భోజనానికి పిలవగా తాము వెళ్లామన్నారు. అక్కడికి మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి వస్తారన్న విషయం తమకు తెలియదన్నారు. భోజనం చేస్తున్న తమకు పల్లె అక్కడకు వచ్చీరాగానే తాము వారిస్తున్నా వినకుండా టీడీపీ కండువాలు వేశారని వాపోయారు. తాము ఇప్పటికీ, ఎప్పటికీ వైఎస్సార్ సీపీ సైనికులమే అని, వచ్చే ఎన్నికల్లో దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని టీడీపీ తగిన బుద్ధి చెబుతామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్టీ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ దుంగావత్ ర మేష్‌నాయక్, ఎంపీపీ దుంగావత్ సునీతాబాయి, సర్పంచ్ ఆనంద్‌నాయక్, అంజినాయక్, సల్లప్పనాయక్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

నల్లమాడ: నల్లసింగయ్యగారిపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహంలో పలువురు టీడీపీనాయకులు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అమడగూరు మండలం తుమ్మల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పీవీ రమణ, ఆదినారాయణ, వెంకటేష్, బుక్కపట్నం మండలం గణికవారిపల్లికి చెందిన లక్ష్మీపతి, మోహన తదితరులు వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు.

కొత్తచెరువు: పుట్టపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం కొత్తచెరువుకు నేత దాల్‌మిల్ సూరి ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కెంపుల నాగేంద్ర, శ్రీనివాసులు, రామాంజనేయులు, మురళి, రాజు, మస్తాన్, సన్నాయప్ప, లక్ష్మయ్య ,శంకర్, నాగేంద్ర, శ్రీరాములు, నామాల రాజు తదితరులు ఉన్నారు.

మతిస్థిమితం లేని మహిళ సంచారం



చెన్నేకొత్తపల్లి: ఓ మతిస్థిమితం లేని మహిళ ఐదు రోజులుగా మండల కేంద్రంలో ఉంటోంది. 44వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దే తలదాచుకుంటోంది. చుట్టు పక్కల వారు తిండి ఇస్తే తిని అక్కడే నిద్రపోతోంది. ఈ మహిళ పేరు బియామా అని.. అనంతపురము నగరంలోని ఎర్రనేల కొట్టాలలో నివసిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. తనకు కుమారులు ఉన్నట్లు సదరు మతిస్థిమితం లేని మహిళ చెబుతోందని పేర్కొన్నారు.

రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే

- మోసకారి చంద్రబాబు హామీలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రామగిరి: మోసకారి చంద్రబాబు హామీలు నమ్మొద్దు. రాబోయేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని గరిమాకులపల్లి, ఎంసీపల్లి, తిమ్మాపురం, మంగాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 30 ఏళ్లుగా చుక్క నీరు లేక కళ తప్పిన పేరూరు డ్యాంకు హంద్రీ-నీవా ద్వారా జలాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. రామగిరి బంగారు గనులను తెరిపించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని వెల్లడించారు. దీంతో వందలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. అంతేగాక రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్‌ప్లాంట్ల ఏర్పాటుకు రైతుల నుంచి భూములు సేకరించడం జరిగిందన్నారు. త్వరలోనే ప్లాంట్ల ఏర్పాటుతో ఏడు వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. కొన్నేళ్ళుగా ఓ కుటుంబ కబంద హస్తాలోలే ఉన్న ముత్యాలమ్మ దేవి ఆలయాన్ని దేవదాయ శాఖ పరిధిలోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పరిటాల కుటుంబం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దోచుకుని దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు.

కూటమికి బుద్ధి చెప్పండి

గత ఎన్నికల్లో డ్వాక్రా, రైతు రుణాలను మాఫీ చేస్తామని చంద్రబాబు అబద్ధపు హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం టీడీపీ, బీజేపీ జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాయని మండిపడ్డారు. వీరు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చడం జరిగిందన్నారు. కులం, మతం ప్రాంతం పార్టీలను చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంతో పాటు రాప్తాడులో అభివృద్ధి జరగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్నారు. ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కత్రా హనుమంతరెడ్డి, సర్పంచులు సిద్దన్న, రాజేష్, రామ్మూర్తి, ఓబిరెడ్డి, నరేంద్ర, చెన్నకేశవరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, జనార్దన్, ఎంపీటీసీలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు



ప్రచారం నిర్వహిస్తున్న మక్బూల్ అహ్మద్

కదిరి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ ఇంటి వద్దకే వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. పట్టణంలోని 29వ వార్డులో బుధవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు అడుగడునా ఎమ్మెల్యే అభ్యర్థికి హారతులు పట్టి స్వాగతించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. కదిరి ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్, డాక్టర్ బత్తల వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అజ్జుకుంట రాజశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాధిక్ బాషా, పట్టణాధ్యక్షుడు జిలాన్, కౌన్సిలర్లు షబ్బీర్, ఇస్మాయిల్, ఇల్లాహీ, ఖాశీం, అల్తాఫ్, రాంప్రసాద్, ఓంప్రకాష్, మురళి తదితరులు పాల్గొన్నారు.